కెసిఆర్ చుట్టూ ఉన్నదెయ్యాలు ఎవరో కనుక్కోవాలి: పొన్నం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 147 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 25 మే 2025




- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా

# పనిచేయాలి

**న్యూఢిల్లీ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించ వచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి సంబంధించి వివరాలు 2లో

## వికసిత భారత్ లక్ష్య సాధనలో

# మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం




**న్యూఢిల్లీ,23 (పిసిడబ్ల్యూ న్యూస్):**వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషిం చాలని మా ఆకాంక్ష అని సిఎం అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిం చామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తా మన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో

## కేరళను తాకిన

# రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకా యి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరి సారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిం చాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతు పవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతు పవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడా ది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు వివరాలు 2లో



## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ,23 (పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు వివరాలు 2లో

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్



**హైదరాబాద్,23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు వివరాలు 2లో



## గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- రోడ్ల నిర్మాణాల్లో అటవీ అధికారులు ముందుకు రావాలి
- అటవీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని, గూడాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక వివరాలు 2లో

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు



**అమరావతి,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. వివరాలు 2లో

## కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో

# భారీ అవకతవకలు

- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట,23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగా యని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిష న్ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాలేశ్వ రం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపో యే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపా ల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నా రు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పని సరిగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు వివరాలు 2లో

# మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి-÷-టటె-డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు-చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పిం చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

**- ఆర్‌ఆర్‌ఆర్‌కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి**

**- ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు- చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు- చేయాలని ప్రధానిని కోరారు.

# కెసిఆర్ చుట్టూ ఉన్నదెయ్యాలు ఎవరో కనుక్కోవాలి: పొన్నం

**హైదరాబాద్,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కెటిఆర్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను ఏం అనలేక కాంగ్రెస్ పై బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కెసిఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కనుక్కోవాలని అన్నారు. కెటిఆర్ ముందు బిఆర్‌ఎస్ సమస్యను పరిష్కరించి.. కాంగ్రెస్ గురించి మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోదీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోదీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోదీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫొటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు-పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్య మంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నా యి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోదీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యా యంగా పలకరించారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశా రు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రా త్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు-చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు-సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యుఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఐరఉ కక్షా యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్‌ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.అటవి చట్టాలను ఉల్లంఘించాలని తాము చెప్పడం లేదని మంత్రి సీతక్క అన్నారు. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు. ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటు-లోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకుపోతున్నాయని వాపోయారు. వన్యప్రాణులకు ప్రమాదమని రహదారులు వేయనీయకపోతే ఎలా అని ప్రశ్నించారు. వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా అయితే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయని.. వాటిని వర్తింపజేసి ములుగు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి తదితర ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలని సూచించారు. మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి సీతక్క కోరారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కేరళను తాకా యని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతు పవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు-ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

# ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44 డివిజన్ బట్టుపల్లి శివారులోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్ నందు అయినవోలు, కాజీపేట మండలాల ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. వారి భవిష్యత్ బోధనా వృత్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యత సమాజ నిర్మాణంలో, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర అని, దేశాభివృద్ధికి, సామాజిక ప్రగతికి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించడం విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తిని పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు గుర్తు చేశారు. ప్రభుత్వ సహకారం మరియు నిబద్ధత, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడం (ఉదా: నిధుల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, నూతన విద్యా విధానాలు). ఉపాధ్యాయుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం యొక్క





ప్రాముఖ్యతను వివరించడం మరియు ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని చెప్పడం. బోధనలో నూతన ఆవిష్కరణలు, సవాళ్లు మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతుల్లో నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో సమర్ధవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. సమకాలీన సవాళ్లను ఎదుర్కొంటూ, నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని ప్రోత్సహించడం. సమాజంతో అనుసంధానం పాఠశాలలు, ఉపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు నెరపడం ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేయాలని చెప్పడం ప్రేరణ మరియు ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని కోరడం విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, వారికి ఆదర్శంగా నిలవాలని, స్ఫూర్తిని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐనవోలు, కాజీపేట మండలాల ఎంఈఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక డిమాండ్స్ సాధనకై మే 26న హైదరాబాదులో రౌండ్ టేబుల్ సమావేశం

- సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 26న హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజబహదూర్ గౌర్ హాల్ లో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన చేనేత పరిశ్రమ పాలకుల నిర్లక్ష్యంతో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, కార్మికులు పనులు లేక గిట్టుబాటు కూలి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య లకు గురౌతున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదన్నారు. వ్యవసాయం తర్వాత రెండవ పెద్ద ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమ పరిరక్షణకు ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టడంలో విఫలమైనాయన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని, కార్మికులకు నిరంతరం పని కల్పించి గిట్టుబాటైన కూలి వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు జరపాలని సహకార సంఘాల రుణాలతో పాటు నేతన్నలరుణాలన్నింటినీ మాఫీచేసి తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు



మరియు టెస్కోకు వెంటనేఎన్నికలు నిర్వహించాలని తదితర సమస్యలపై చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, చేనేత పరిశోధకులు డాక్టర్ నరసింహారెడ్డి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, చేనేత ప్రముఖులు పాల్గొంటున్నారని చేనేత శ్రేయోభిలాషులు సకాలంలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా టి-పిసిసి రథ సారథి జన్మదిన వేడుకలు

- డిసిసి భవన్ లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే,ఎంఎల్సీ,జిల్లా అధ్యక్షులు
- రెండు జిల్లాల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా.., శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ శనివారం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నిత్యం ప్రజా సేవలో పాల్గొంటూ,పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న అధ్యక్షుల వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ప్రసాదించాలని తెలిపారు.ఈ వేడుకలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# 28 నుండి జూన్ 12 వరకు శిక్షణ కార్యక్రమం

**పరకాల, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆపదమిత్ర (డిజాస్టర్ మేనేజ్మెంట్) 28 నుండి వచ్చేనెల 12 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంనకు 7th క్లాస్ ఉత్తీర్ణులై 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 40 సంవత్సరాల లోపు వయసు వారు ఈ శిక్షణ కార్యక్రమానికి అర్హులని, అనుమకొండ జిల్లా వాస్తవ్యులు అయి ఉండాలని, శిక్షణ కార్యక్రమానికి వచ్చే వారికి రవాణా బత్యం, భోజన సౌకర్యం, అకామిడేషన్ సదుపాయం ఉంటుందని, హనుమకొండ వారికి మడికొండలో గల దుర్గా బాయి దేశముఖ ప్రాంగణం, పరకాల లోని వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని డీఎఫ్ఓ నాగరాజు తెలిపారు. సమాచారం ఇవ్వడానికి 8712699304 అగ్నిమాపక కేంద్రం హనుమకొండ, 871239 9306 పరకాల అగ్నిమాపక కేంద్రంనకు సమాచారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని వారు తెలిపారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి
- విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి




**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం భీమారం స్కిల్ స్టాక్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయా లను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి హన్మకొండ డీఈవో వాసంతి, ఎసిపి సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టి-పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ గుమ్మా మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన సందర్భంగా శనివారం హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తల తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే,కర్ర హరీష్ రెడ్డి, రైతు రాజు, కందుకూరి పూర్ణచందర్, రూపురెడ్డి సాయిరెడ్డి, పోలేపాక అశోక్, పొన్నాల రఘు, రాజేష్, బిజిలి సంపత్ బత్తుల స్వాతి, యూత్ నాయకులు సింగారపు బాబ్జి, సౌరం చరణ్, తో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హన్మకొండ, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి మాజీ సర్పంచ్ పార్సి శంకర్ రావు ఇటీవల మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం వారి నివాసానికి వెళ్లి శంకర్రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితంగా ఉండే శంకర్ రావుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పెద్దమ్మగడ్డ,భద్రకాళి ఆలయ ప్రాంగణాలను పరిశీలించిన ఎమ్మెల్యే,మేయర్, కుడా చైర్మన్,కలెక్టర్,కమిషనర్..



**హన్మకొండ, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగర అభివృద్ధి,సుందరీకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలసి పెద్దమ్మగడ్డ,గొల్లపల్లి, భద్రకాళి ఆలయ ప్రాంగణంలో పరిశీలించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు చేపట్టడంలో భాగంగా రోడ్డు వేడేల్పు చేయడం తప్పనిసరి అని అన్నారు. అన్యాక్రాంతం అవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.





పిపి శ్రీనివాస్ నూతన ఆర్టిఐ కమిషనర్‌గా ఎన్నికైన సందర్భంగా ఖమ్మంలో సన్మానించడం జరిగింది. ఇతను సీనియర్ పాత్రికేయులు. ప్రస్తుతం బిగ్ టీవీ రీడర్గా పనిచేస్తున్నారు.

## ఆర్టిఐ కమిషనర్ పివీ శ్రీనివాసరావుకు టీజేఎఫ్ ఘన సన్మానం



**ఖమ్మం, మే24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ పివీ శ్రీనివాసరావు ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. ఖమ్మం వాసి పివీ శ్రీనివాసరావుకు (ఆర్టిఐ) సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆయనను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేసిన పివీ శ్రీనివాసరావు మన ఖమ్మం వాసి కావడం సంతోషదాయకమని, విద్యార్థి దశ నుంచి అలుపెరగని పోరాటాలు నిర్వహించి అసంచలమైన దృఢ సంకల్పంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరి మన్ననాలు పొందిన పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఐ కమిషనర్ గా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఆయన పైన కష్టానికి తగిన ఫలితం లభించినట్లు అయిందని, ప్రజల శ్రేయస్సు కోసం మరింత వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందులో ఉపేందర్, వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు , నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు రామారావు, పోన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, మూల జీవన్ రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, మందుల వెంకటేశ్వర్లు, యాదగిరి, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు, నరేష్, మోహన్,పి. వి. తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వాలనీ మెడికల్ కాలేజీల ముందు నల్ల బ్యాడ్జీలతో విద్యార్థుల నిరసన...

**కరీంనగర్ జిల్లా, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తమకు రావలసిన స్టైఫండ్ చెల్లించాలని కరీంనగర్ జిల్లాలోని మెడికల్ కాలేజీల ముందు నల్ల బ్యాడ్జీలతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో చదువుతున్న వైద్య విద్యార్థులకు యజమాన్యాల నుంచి రావాల్సిన స్టైఫండ్ ఇవ్వటం లేదని, ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్నప్పటికీ మేనేజ్మెంట్లు ఒక్క రూపాయి కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.




# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ప్రతి విద్యార్థి జీవితంలో టీచర్ పాత్ర గొప్పది
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన
- పభుత్వ పాఠశాలలో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ పెట్టాలి
- విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలి





**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, పాఠశాలలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది, నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రఘునాథ్ పల్లి మండలం, నిడిగొండలోని సిజెఐటి లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాని ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తరగతుల నిర్వహణను పరిశీలించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి జీవితాలను బాగుచేసే సువర్ణవకాశం టీచర్లకు లభించిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో సైతం ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యా నైపుణ్యం అందించగలిగితే వారు సూపర్‌పవర్‌గా ఎదుగుతారని అన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీని కోసం నాణ్యమైనవిద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

# జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):**వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని S.V.V.R.N.R ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి సుమారు రూ. 14.45 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న భవనానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. విద్యారంగం అభివృద్ధికి మరో ముందడుగుగా వర్ధన్నపేట మున్సిపల్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న కళాశాల భవనానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు శనివారం రోజున శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, విద్యారంగ అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని., అందులో భాగంగానే ఈ నూతన కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. "నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ఈ నూతన భవనం విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన అభ్యాస వాతావరణాన్ని అందిస్తుందని తెలిపారు. 14.45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ భవనంలో తరగతి గదుల సంఖ్య, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలు ఉంటాయని వివరించారు. నూతన భవనం తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరిన్ని మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# 31న ఢిల్లీలో పద్మశ్రీతో వరంగల్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకి ఘనంగా స్వాగతం పలకాలి



**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):**భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును ఈ నెల 27 న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని 31 వ తేదీన తొలిసారి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎం ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ లు పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ లోని హంటర్ రోడ్ లో గల సత్యం కన్వెషన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ మడమతిప్పకుండా మూడు దశాబ్దాలుగా పోరాటం చేసి మాదిగ ప్రజల్ని గెలిపించడం జరిగిందని అన్నారు. రాజకీయంగా పార్టీలు పదవులు, అవకాశాలు ఇవ్వడానికి చూసినప్పటికీ వాటిని తిరస్కరించి జాతి కోసం స్వతంత్రంగా నిలబడి వర్గీకరణ విజయాన్ని సాధించి పెట్టడం జరిగింది. ఒక వర్గీకరణ కోసం మాత్రమే కాకుండా గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగుల పెన్షన్ల కోసం, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సంక్షేమం కోసం, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ల కోసం, మహిళల మీద అత్యాచారాలు నిరోధన కోసం, ఎన్నో పోరాటాలు చేసి ఆ ఫలాలను అన్ని వర్గాలకు అందించిన చరిత్ర మందకృష్ణ మాది గారికి ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగున్నర దశాబ్దాల మందకృష్ణ మాదిగ ఉద్యమ జీవిత ప్రస్థానాన్ని గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో గౌరవించిందని అన్నారు. పద్మశ్రీ యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అలాగే ఈనెల 27న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకొని, నేరుగా 31వ తేదీన వరంగల్ నగరానికి మందకృష్ణ మాదిగ గారు విచ్చేయుచున్న సందర్భంగా భారీ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలుకుతామని అదే రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును నిర్వహిస్తామని అన్నారు. మందకృష్ణ మాదిగ స్వాగత కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం పద్మశ్రీ పురస్కారం పొందడం రెండిటిని దృష్టిలో పెట్టుకొని లక్షలాదిమంది మాదిగ ప్రజలతో వరంగల్ నగరంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం చేయడానికి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు అన్ని వర్గాల ప్రజలు మరొకసారి అండదండలు అందించి ఉద్యమానికి తోడుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ, మంద వెంకటేశ్వరరావు, బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి మాదిగ, దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తీక్ మాదిగ, పుట్ట రవి మాదిగ, కొయ్యాడ మల్లేష్ మాదిగ, మంద రాజు మాదిగ, జన్ను దినేష్ మాదిగ, బిర్రు మహేందర్ మాదిగ, కందికట్ల విజయ్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, ముక్కెర ముకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆయా జిల్లాల అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, కట్ల రాజశేఖర్ మాదిగ, పుల్లూరి కరుణాకర్ మాదిగ, బట్టు విజయ్ మాదిగ, కొంగర పూర్ణ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# భవిష్య అకాడమీలో ఉజ్వల భవిష్యత్తు

- ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ కోర్సులపై ప్రత్యేక దృష్టి
- భవిష్య అకాడమీ డైరెక్టర్లు బండి రామిరెడ్డి శ్రీలత



**ఖమ్మం మే24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ లో ఇంటర్మీడియట్ బైపిసి ఎంపీసీ తరగతులు ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ బండి రామిరెడ్డి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ బైపీసీ లో 440 మార్కులకు గాను 436,430, 420, సెకండ్ ఇయర్ బైపిసి లో 1000 మార్కులకు గాను 991, 985, 984, 982, వంటి రాష్ట్రస్థాయి మార్కులను భవిష్య విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీలో ఐఐటి లేదా మెడికల్ సీటు సాధనకు ఖమ్మం నగరంలో లిమిటెడ్ సీట్లు కలిగిన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సువిశాల వాతావరణం లో ఏసీ క్లాస్ రూమ్స్ లో అత్యున్నత శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థుల పాలిట ఒక వరంగా మారింద అని సంస్థ నిర్వాహకులు బండి రామిరెడ్డి తెలిపారు. జూన్ 6 2025 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో నీట్ లాంగ్ టర్మ్ తరగతులు ప్రారంభించబడతాయని డైరెక్టర్ బండి శ్రీలత తెలిపారు. బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కట్టు జట్టమైన సెక్యూరిటీ కలిగిన బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ సీట్లు కలిగిన తమ అకాడమీలో ముందస్తుగా చేరి తమ సీటును రిజర్వు చేసుకోవాలని, భవిష్య అకాడమీలో చేరిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

## నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**• జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య**



**చిట్యాల, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గుంటూరు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాపురం ఎంపీటీసీ పరిధి గుంటూరు పల్లి ఇన్చార్జి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అధికారంలోకి వచ్చినాక ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఈ నియోజకవర్గానికి తీసుకువచ్చి విద్యా ,వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచుకుంటు రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తూ ఉన్నారని అన్నారు ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతానని చెబుతున్న ఎమ్మెల్యే గారికి కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తూ పార్టీ కోసం సమైక్యంగా పటిష్టంగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి గడపగడపకు తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థలు సర్పంచ్ ,ఎంపీటీసీ జడ్పీటీసీ ,ఎంపీపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దెన నాగరాజు ,శివరామకృష్ణ,మన్యం శ్రీనివాసరావు,పాశం శంకర్ కోటపాటి సాంబశివరావు , కంకణాల రామ కోటేశ్వరరావు ,నాగేశ్వరరావు మన్యం పెద్ద తిరుపతయ్య, కంకణాల లక్ష్మీనారాయణ,కొంక వెంకటప్పయ్య దుగ్గినేని హరిబాబు,మన్యం చిన్న తిరుపతయ్య, పంచమర్తి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...





**కరీంనగర్,మే24(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నేడు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, పిసిసి కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నేత రహమత్ హుస్సేన్ తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరైనారు. ఎన్ ఎస్ యు ఐ ద్వారా విద్యార్థి దశ నుండి పిసిసి అధ్యక్షుని స్థాయి వరకు ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించారని వారి క్రియాశీలతను గుర్తించిన పార్టీ అధిష్టానం మహేష్ కుమార్ గౌడ్ ని టిపిసిసి అధ్యక్షులుగా నియమించి కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో నిరూపించింది అని కొనియాడినారు. మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించి అటు పార్టీకి ఇటు ప్రజలకు సేవలు అందించాలని అంజన్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్ కంకణాల అనిల్ కుమార్ మొహమ్మద్ ఇమ్రాన్, వంగల విద్యాసాగర్, వీర దేవేందర్ పటేల్, నెల్లి నరేష్, మడిశెట్టి భూమయ్య ఆకుల నరసయ్య, కట్ల సతీష్ శ్రీరాముల రమేష్, బట్టు వరప్రసాద్, ముద్దసాని క్రాంతి, సిరిపురం మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి...



**గార్ల, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గార్ల మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలలో గత ఐదు వారాలుగా ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లుల ను చెల్లించాలని ప్రజలు,ఉపాధి కూలీలు,ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూలీలకు బకాయిల చెల్లింపు,కనీస సౌకర్యాల కల్పన,మరియు కూలీల వేతనాలు జమ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ కూలీలకు వేసవి అలవెన్స్, మంచినీరు, పనిము ట్లు, నీడ కొరుకు టెంట్ల ఏర్పాట్లు, పే స్లిప్పులు, మెట్లకు పారితోషికం, ప్రమాద బీమా రు. 5 లక్షలు ఇవ్వాలని కోరుతున్నారు. ఉపాధి కూలీలకు బకాయి ఉన్న కూలి డబ్బులు చెల్లిం చాలని డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారులు కానీ, జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇస్తానన్న ఆత్మీయ భరోసా పథకం కింద రూ. 12 వేల రూపాయలు ఇప్పటికీ అందించ లేదనే ఆరోపణలు మండల వ్యాప్తంగా వినిపిస్తూనే ఉన్నాయి. కూలీల వేతనాలు ఇవ్వడంలో పాలక ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపిస్తున్నారు. గ్రామాలలో వలసల నివారణకు ఉపాధి హామీ పనులు చేసు కుని కుటుంబాలను పోషించుకునే పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలీచాలని వేతనాలు ఉండటం వలన తమ పిల్ల, పాపలతో సుదూర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి దాపురిస్తుం దని ఆందోళన చెందుతున్నారు. వేసవిలో మండుటెండల్లో పని చేస్తూ, మండలంలో ఇప్పటికే ఇద్దరు కూలీలు వడదెబ్బకు గురై మృతి చెందిన సందర్భాలు ఉన్నప్పటికీ అధికారులు ఉపాధి హామీ కూలీల కు కల్పిం చాల్సిన సౌకర్యాలు కల్పించకపోవడం విచారకరం అని ఉపాధి కూలీలు వాపోతున్నారు. పని ప్రదేశా లలో ఇప్పటివరకు ఎంపీడీవో గాని, టెక్నికల్ అసిస్టెంట్లు గానీ, ఫీల్డ్ అసిస్టెంట్లు గానీ పర్యవే క్షించక పోవడంతో తాము పనిచేసిన పనులకు తగ్గ వేతనాలు చెల్లించడం లేదని ఉపాధి కూలీలు ఆరో పిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఐదు వారాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలని ఉపాధి కూలీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## విజయ డైరీ నూతన పాల ఉత్పత్తులను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** విజయ డెయిరీ యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలను అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ లోని విజయ డైరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు – పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డైరీ నూతన పాల పదార్థాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అనుసంధానం చేసే రీతిలో తాను చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్ లో విజయ డైరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లోటు బడ్జెట్ అధిగమించి అన్ని సమస్యలను తీరుస్తుంది అని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డైరీ నూతన ఉత్పత్తులు సామాన్య ప్రజలు వినియోగించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెలవప్మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులాలను తీసేయడం సరికాదు

**• తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: పిడిఎస్యు**



**ఖమ్మం, మే 24 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్సీ గురుకుల కాలేజీలను మూసివేయడం సరికాదని ఎన్ని తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఖమ్మం జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకుంటున్న ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తక్షణమే ప్రభుత్వం తీసుకోవాలి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి బాలికలు సత్తుపల్లి బాలురు భద్రాచలం బాలికలు ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో కళాశాలలో మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. గురుకులల్లో చదువుకుంటున్న విద్యార్థులు కార్పొరేట్ ప్రైవేటు కళాశాలల డేటుగా చదువుకుంటున్నారు కానీ ప్రభుత్వం వీటిని తీసేసి బడా కార్పొరేటర్ విద్యాసంస్థలు కొమ్ము కాస్తూ ఉంది కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్ష రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ నేపథ్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద మధ్యతరగతి వెనుకబడిన వర్గాలు విద్యార్థులకు గురుకులాల్లో ఎంతో ఆసరాగా నిలిచాయి కానీ ఈ ప్రభుత్వాలు విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా సిగ్గు చోటు కులానికో గురుకులం తీసుకొచ్చి విద్యార్థుల్ని వేరు వేరు చేసి ఉన్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది పేద విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలు తీసేయడమేమిటి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనియెడల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి మంత్రుల ఇల్లులు క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామని వారు ప్రకటనలో హెచ్చరించారు.

## తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకుపోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు

**• నిమ్మకు నీరెత్తినట్లున్న తెలంగాణ ప్రభుత్వం,**

**• ముఖ్యమంత్రి, మంత్రులు ఏం చేస్తున్నట్లు?**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ ఆర్ బి ఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం?కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ ఆర్ బీ ఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ ఆర్ బి ఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు.తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్ పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డి పాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.





## ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల పైన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అమేర్ అలీ ఖాన్...

**కరీంనగర్,మే25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ ప్రవేశ పెడుతున్న ముస్లిం మైనారిటీ లోన్స్ మరియూ షాదీ ముబారక్ రానున్న రోజులలో బడ్జెట్ పెరుగుదలను చూసి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను అందిస్తామని అన్నారు. రానున్న రోజులలో ఇంటీగ్రీట్ స్కూల్స్ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని అన్నారు త్వరలో మిగతా 6 గురు మంత్రులని వచ్చే నెల చివరి వారంలో వేస్తారని అందులో ఒకటి ముస్లిం మైనారిటీకు ఉంటుందని అన్నారు. నామినేట్ పదవులలో తెలంగాణా ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తప్పక అందరికి న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ సమద్ నవాబ్, అక్బర్ అలీ నేహాల్ అహ్మద్ కమరోద్దీన్ లేయిక్ ఖాద్రీ అబ్దుల్ రహేమన్ ఎండీ కలిమోద్దీన్ అబ్దుల్ బారి బషీర్ సలీం జమీల్ అజీం ఫెరోజ్ ఆరిఫ్ ఖాన్ అజహ్మత్ సాధుల్లాహ్ సిరాజ్ షేబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఒక వేశ్య లాగా చూశారు

**• తీవ్ర మనస్తాపంతో వెనుదిరిగిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ**

**• తీవ్రంగా వ్యతిరేకించిన మహిళా సంఘాలు**

**• హైదరాబాద్, తెలంగాణ ఇజ్జత్ తీసిన రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మిస్ వరల్డ్ అందాల పోటీలపై సంచలన వ్యాఖ్యలు చేసిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ. నిర్వాహకులు నన్ను ఎన్నో విధాలుగా అవమానించారు, ఇలాంటి ఇబ్బందులు నేను ఎక్కడ ఎదుర్కోలేదు. నిర్వాహకుల ప్రవర్తన, పోటీ జరుగుతున్న తీరు చూస్తే, నన్ను వేశ్య లాగా చూస్తున్నారు అనిపించింది. ధనవంతులైన మగాళ్ల ముందు మమ్మల్ని అంగడి బొమ్మగా నిలబెట్టి ఊరేగించారు. సమాజంలో మార్పు కోసం, మంచి కోసం మిస్ వరల్డ్ పోటీలకు వచ్చాను, కానీ అందాల ఆరబోతకు కాదుఅందాల భామలను సర్కస్లో ప్రదర్శించే కోతుల లాగా ట్రీట్ చేస్తున్నారు. ఇన్ని అవమానాలు భరించలేక అక్కడ ఉండలేకనే పోటీ మధ్యలోనే ఇంటికి వచ్చేశాను అని ఆవేదన వ్యక్తం చేసిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ. ఆడవాళ్ళ పట్ల ఇంత దారుణంగా వ్యవహరిస్తారా అని మండి పడుతున్న మహిళా సంఘాలు, ప్రతిపక్ష పార్టీ నాయకులు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం:మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టారీతిగా మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మతి భ్రమించినట్లుంది. చెప్పిన అబద్దాన్నే మళ్లీ మళ్లీ చెబితే ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉత్తం ఉండటం దౌర్భాగ్యం. కాళేశ్వరం ప్రాజెక్టు పై దుష్ప్రచారం చేయడమే రేవంత్, ఉత్తమ్ లకు సింగిల్ పాయింట్ ఎజెండా గా మారింది. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్లను, పంప్ హౌజ్ అను వాడుకుంటూనే మరోవైపు అది వైట్ ఎలిఫెంట్ అనడం చెల్లదు ఉత్తమ్ గారూ..ఈ మాత్రం కామన్ సెన్స్ కూడా లేకుంటే ఎట్లా?రేవంత్, ఉత్తం లే తెలంగాణ పాలిట వైట్ ఎలిఫెంట్లు.ఒకరు రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్నారు, మరొకరు నీటి వాటాకు గండి కొడుతున్నారు.ఏడాదిన్నర నుంచి కాళేశ్వరం మీద కుట్రలు చేయడం తప్ప, ఎక్కడా ఒక ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు, ఒక్క ఎకరాకు నీళ్ళు ఇచ్చింది లేదు. తుమ్మిడిహెట్టి దగ్గర కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చుడం కమిషన్ల కోసమే అని అదే పనిగా కారు కూతలు కూస్తున్నారు.తుమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని ఫిబ్రవరి 18, 2015, మార్చి4, 2015 చెప్పిన సిడబ్లుసీ రాసిన లేఖల్లో పేర్కొన్న మాట వాస్తవం కాదా? ఏడేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకు అనుమతులు సాధించలేదు?తుమ్మిడిహట్టి వద్ద చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్న మాట వాస్తవం కాదా?తమ్మిడిహెట్టి వద్ద మీరు ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యర్థమే అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వానికి ఉత్తరం రాసిన మాట వాస్తవం కాదా?ఏడేళ్లు మహారాష్ట్ర, ఏపీలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు సాధించలేదు, తట్టెడు మట్టి తీయలేదు, ఒక్క ఇటుక పేర్చలేదనేది దాచేస్తే దాగని సత్యం ఉత్తం. తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట 2328 కోట్లు స్వాహా చేసిన మీరా అవినీతి గురించి మాట్లాడేది.అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే. పులులు శాకాహారం గురించి మాట్లాడటమే. కాంగ్రెస్ అంటనే కరెప్షన్, కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉంది.ప్రజాధనం వృథా కావొద్దనే ఉద్దేశ్యంతో మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చే విధానాన్ని రద్దు చేసిన చరిత్ర బిఆర్ఎస్ ది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం 2007లో 17,875 కోట్లకు జీవో ఇచ్చి, 19నెలల్లోనే ఏ పని చేయకుండానే 38,500 కోట్లకు పెంచారు.ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పుడు 40,300 కోట్లకు పెంచారు. ఏ పని చేయకుండానే అంచనాలు ఎలా పెరిగాయి. నాలుగేండ్లలో పూర్తి చేస్తామని చెప్పి, తట్టెడు మట్టి తీయకుండానే పదేండ్లలో సర్వే, మొబిలైజేషన్ పేరిట రూ. 2328 కోట్లు దండుకున్నది మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కాదా?ప్రాణహిత ప్రాజెక్టు కోసం ఏడేండ్లలో 10వేల కోట్లు ఖర్చు చేసినం అని చెప్పడం శుద్ధ అబద్ధం, భూసేకరణ, ఇతర అన్ని పనులకు మీరు చేసిన ఖర్చు కేవలం 3780 కోట్లు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత ఉన్నది నిజమే అయితే, తెలంగాణ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనే సోయి నిజంగానే ఉంటే, పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు పనులు ప్రారంభించలేదు, అనుమతులు ఎందుకు సాధించలేదు? బ్యారెజీ ఎందుకు కట్టలేదు, గ్రావిటి కెనాల్ ను ఎందుకు ఎల్లంపల్లి వరకు తవ్వలేదు. మీరు ఆ రెండు పనులు చేస్తే, ప్రాజెక్టు రీ డిజైనింగ్ చేయాల్సిన అవసరం ఉండేది కాదు.మీరు చేసిన తప్పులు సరిదిద్దేందుకు, చేసిన ఖర్చు వృథా కాంకుడా ఉండేందుకు ప్రాణహిత ప్రాజెక్టుకు రీ డిజైనింగ్ చేసి, కాళేశ్వరం నిర్మించినం. ఆనాడు కమీషన్లు దండుకొని, జేబులు నింపుకున్నది మీ ప్రభుత్వమే కదా.జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది మీ నాయకులే కదా? జలయజ్ఞం ధన యజ్ఞం అని ఆనాడు కాగ్ రిపోర్టు ఇవ్వడం వాస్తవం కాదా?ఇప్పుడు కూడా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పి 18 నెలలు గడుస్తున్నా, ఎందుకు తట్టెడు మట్టి తీయలేదో చెప్పాలని ఉత్తం, ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో ఆరు లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇస్తమన్నరు, ఆరు ఎకరాలకు కూడా ఇచ్చింది లేదు. ముందు దీనికి జవాబు చెప్పండి.దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో బీటలు వారిన భూములకు సాగు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ గారు ప్రాజెక్టు రూపకల్పన చేసారు.కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, గోదావరి జలాలను బీడు భూములకు మళ్లించారు, తెలంగాణను సస్యశ్యామలం చేసారు.అసెంబ్లీ సాక్షిగా మీరు విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారమే, 20లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీళ్ళు అందాయి.కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మీ ఇంజినీర్లు అధికారికంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 20లక్షల 33వేల 572 ఎకరాల కొత్త ఆయకట్టు, స్థిరీకరణ జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం కూడా ఉత్తంకు తప్పుగా కనిపిస్తున్నది.మీలాగా మేము బ్రోకర్లను పెట్టుకొని, 170 కోట్లు లంచాలు ఇచ్చి రుణాలు సేకరించలేదు.ఇష్టారీతిగా ప్రాజెక్టు వ్యయం పెంచారు అంటున్నారు... మీరు ప్రాణహిత ప్రాజెక్టును ఎలాంటి పనులు చేయకుండానే 40వేల కోట్లకు పెంచారు.దాన్ని అలాగే కొనసాగించి ఉంటే అంచనా వ్యయం 80వేల కోట్లకు చేరేది.దేశంలో అంచనాలు పెంచకుండా పూర్తయిన ప్రాజెక్టు ఏదైనా ఉంటే చెప్పాలని సవాల్ విసురుతున్నా.అత్యంత తక్కువ కాస్ట్ ఎస్కలేషన్ తో పూర్తి చేసిన ప్రాజెక్టు కాళేశ్వరం. మీరు దగ్గరుండి కట్టించిన పులి చింతల ప్రాజెక్టుతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన ఇతర ప్రాజెక్టుల అంచనా వ్యయాలను ఒకసారి చూసి మాట్లాడాలని కోరుతున్నాం.ప్రాజెక్టు వ్యయం పెరిగిందని పదే పదే మాట్లాడుతున్న మీరు ఈ కింది విషయాలను పరిగణలోకి తీసుకుంటే మంచిది.1, జలాశయాల సామర్థ్యం 16 టిఎంసీల నుంచి 141 టీఎంసీలకు పెంచినం. 2, నీటి వినియోగం 160 టీఎంసీల నుంచి 240 టీఎంసీలకు పెంచినం. 3, ఆయకట్టు 16.40 లక్షల ఎకరాల నుంచి (18.25 లక్షల ఎకరాల ఆయకట్టు, 18.80 లక్షల ఎకరాల స్థిరీకరణ) 37 లక్షల ఎకరాలకు పెంచినం.4, పంపింగ్ సామర్థ్యాన్ని 1.80 టీఎంసీ నుంచి 3 టీఎంసీలకు పెంచినం.5, ఆన్లైన్ జలాశయాల సామర్థ్యాన్ని పెంచినందుకు భూసేకరణ, పునరావాసం కోసం ఖర్చు చేసినం. ఎకరానికి 2 లక్షలు ఇస్తే, ఎకరానికి 11 లక్షలు భూ పరిహారం ఇచ్చినం.మంత్రి గారు కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. గతంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి గ్రావిటీ ప్రాజెక్టు అని చెప్పిన మంత్రి నిన్న మాట మార్చి ఒక్క పంపు ఉంటది అంటున్నడు.గతంలో ఓసారి ప్రిపేర్ అయి రాలేదని చెప్పి తన అజ్ఞానాన్ని చాటుకున్నడు, నేడు ఒక పంపు చాలంటూ మరోసారి అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నడు. ఒక్క పంపు, రెండు పంపులు ఉంటయ్యా మంత్రి గారు. ప్రతి చుక్కను అవసరమైనంత మేరకు ఎత్తిపోయాల్సిందే. గ్రావిటీ లేనే లేదు. రెండు దశాబ్దాలుగా పక్కన పెట్టడం వల్లనే ఎస్ఎల్బీసీ సొరంగం కూలిందని మంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.మా ప్రభుత్వ హయాంలో 3200 కోట్లు ఖర్చు చేసి 12 కిలోమీటర్లు సొరంగం సహా డిండి, పెండ్లిపాకల పనులు పూర్తి చేసినం.ఈ విషయాన్ని నిరూపించడానికి నేను సిద్దంగా ఉన్న. నువ్వు సిద్దంగా ఉన్నవా, కాదని నువ్వు నిరూపిస్తవా. ఎక్కడ చర్చ చేద్దాం.. హైదరాబాద్ లో చేద్దామా? హుజూర్ నగర్ లో చేద్దామా?ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, భూసార పరీక్షలు నిర్వహించకుండా, హడావుడిగా పనులు మొదలు పెట్టి, 8 మంది ప్రాణాలను బలిపెట్టింది మీరు కాదా?వంద రోజులు కావొస్తున్నా, సొరంగంలో చిక్కుకున్న వారి శవాలను కూడా బయటికి తీయని అసమర్థులు మీరు.ఎస్ఎల్బీసీ భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేసింది మీ నిర్లక్ష్య పాలన. మీ అనాలోచిత చర్యల వల్ల ఎస్ ఎల్ బీ సీ కుప్పకూలింది. మీ అసమర్థతకు చెల్లించిన మూల్యం 8 మంది ప్రాణాలు.తెలంగాణ జీవ ధార కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎప్పుడు, ఎక్కడ వాస్తవాలు చెప్పడానికైనా మేము సిద్ధం. విచారణ తర్వాత చర్యలు తప్పవని మంత్రి గారు ముందే ఎలా ప్రకటిస్తున్నారు? మంత్రి మనసులో ఉన్న కుట్రకు ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలి?

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**చిట్యాల,మే 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు అనంతరం మల్లయ్య మాట్లాడుతూ నిరుపేదలు, ఆర్థికంగా లేని విద్యార్థులు కళాశాలలు ఈ రాష్ట్ర ప్రభుత్వం మూసివేయడం వలన తమ చదువులు కొనసాగించ లేక పోతారని తెలిపారు.ప్రభుత్వం రద్దు చేసే గురుకుల జూనియర్ కళాశాలలు తెలంగాణ రాష్ట్రంలోదాదాపు 14 .15 కళాశాలలను మూసివేసే ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేశారు లేని యెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారుఈ సమాచారాన్ని జిల్లా కలెక్టర్. స్థానిక శాసనసభ్యుల గార్లకు రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల సాంస్కృతిక కార్యదర్శి దాసారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల అండతోనే తిరంగ్ యాత్రపై దాడి

**• ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న పోలీసు యంత్రాంగం • దాడి చేసిన వారినొదిలేసి.. పోస్టులు పెట్టినవారిపై కేసులా..? • విలేకర్ల సమావేశంలో బిజెపి పరిశీలన కమిటీ డిమాండ్**

**ఖమ్మం, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్ధతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం నగరంలోని హొటల్ మనార్వ గ్రాండ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్‌సెల్ అడ్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు



మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్ధతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు ఖండిరచలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తిరంగ యాత్రపై దాడి జరిగితే కనీసం ఖండిరచడానికి కూడా మీకు మనసు రాలేదా? అని స్థానిక మంత్రులను ఉద్దేశించి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ఫలితం ఏంటి? అని కొందరు చేస్తున్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ "పాకిస్తాన్ ప్రధాని మావల్ల కాదు.. తప్పైందిరో మొర్రో" అని ఒప్పుకుంటున్నప్పటికీ.. అలాంటి వ్యాఖ్యలు చేసే వారికి సోయిలేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. అమెరికా, చైనాలాంటి పెద్ద దేశాలు సైతం యుద్దానికి దిగాల్సిన పరిస్థితి వస్తే భారత్ వద్ద ఉన్న ఆయుధాలను చూసి నోరెళ్లబెడుతున్నాయని స్పష్టం చేశారు. తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ ర్యాలీ కాదని, దేశ భద్రత కోసం అహర్నిషలూ పోరాడుతున్న జవాన్లకు మద్ధతుగా జాతీయవాదులు, మేదావులు కలిసి చేస్తున్న మహొన్నతమైన కార్యక్రమమని వివరించారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 25న జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్ధతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా, దేశంలో శాంతి నెలకొనేలా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశానుసారం దాడి ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి నివేదికను అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టం రుణం తీర్చుకుంటది

**• మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను**

**• ఆర్టీఐ కమీషనర్ పివి శ్రీనివాస్**

**ఖమ్మం, మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు, జీవితంలో ఆటుపోట్లు, తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన, సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జివి, బిచ్చాల తిరుమలరావు, ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ..



నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. కానీ నాతో భౌతికంగా విడిపోయిన వ్యక్తులు ఈరోజు ఉండుంటే నాకంటే ఎక్కువ సంతోష పడేవారు. అందులో ముఖ్యులు నూకల నరేష్ రెడ్డి, మా అమ్మ గారు, అదేవిధంగా బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. అభిమానం పొందుటంలో ఉన్న తృప్తి ఏ పదవితోకానీ, డబ్బుతో కానీ వెలకట్టలేనిదన్నారు. కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. పీవీ శ్రీనివాస్ సహచరిణి సృజన మాట్లాడుతూ.. ఉద్యమం ద్వారా జీవితంలో పడ్డ కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరు పేరుతో పలకరించడంతో పాటు 'ఆ చల్లని సముద్ర గర్భం' పాటను అద్భుతంగా పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది. పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు, అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీ న్యూస్ బ్యూరో వెన్నెబొయిన సాంబశివరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షకార్యదర్శులు వనం వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరావు, కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్, ప్రకృతి వైద్యులు కెవై రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, టీఎస్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్, కూరపాటి రంగరాజు, కె దిలీప్, యర్రమల్ల శ్రీను, నందగిరి శ్రీను, సాగర్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, వర్తక సంఘం జిల్లా నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, రైతుసంఘ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, మందుల ఉపేందర్, చక్రవర్తి, జగదీష్, ఐజేయు నాయకులు వేణు, భూపాల్, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆకుల గాంధి, పారా నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ప్రముఖ గాయకులు ఎస్.పాల్, పరకాల అజయ్, విజయ్, పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మాది..ప్రజా ప్రభుత్వం.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

● గతంలో ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి ఉండేది కాదు.. ఇప్పుడు సెక్రటేరియట్ కళ కళలాడుతోంది ● ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ● చెరువు మాదారంలో పచ్చిరొట్ట విత్తనాల సంచులు, నేలకొండపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

**ఖమ్మం/నేలకొండపల్లి , మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. పాలన సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లిలో తిరుమలాపురం తండా, అజయ్ తండా అర్హులైన లబ్ధిదారులు 14 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. చెరువు మాదారంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల సంచులు అందజేశారు. ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రైతులు, మహిళలు, యువజనుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. గతంలో పదేళ్లు పాలించి కేసీఆర్ లక్ష



కోట్ల తో కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రూ. 7 వేల కోట్లతో చేపట్టి 20 శాతం మాత్రమే పనులు చేశారని అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తేనే చట్ట సభలకు పోతున్నామని.. నిరంతరం వారి పక్షాన పని చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి ని కలవలేని దుర్భర పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నిత్యం ప్రజలతో సెక్రటేరియట్ కళకళలాడుతోందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# థ్యాంక్యూ హైడ్రా..

## - థ్యాంక్యూ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తమ జీతంలో పైసా పైసా కూడబెట్టిన డబ్బులతో హైదరాబాద్‌లోని మియాపూర్ హైదర్ నగర్ సర్వే నంబర్ 145/3లో 9 ఎకరాల 30 గుంటల భూమిని కొనుక్కున్నారు. 2000 సంవత్సరంలో అంటే 25 ఏండ్ల కిందటే డైమండ్ హిల్స్ పేరిట అసోసియేషన్ కూడా ఏర్పాటు చేసుకున్నారు.ఈ లేఅవుట్?లో మొత్తం 79 ప్లాట్లు ఉన్నాయి. అయితే, ఈ భూమి తనదేనంటూ 2007లో డాక్టర్ ఎన్.ఎస్.డి.ప్రసాద్? అనే వ్యక్తి కబ్జా చేశాడు.ఆ భూమి చుట్టూ ఐరన్?షీట్స్?తో ఫెన్సింగ్? ఏర్పాటు చేశాడు.భూమిని ప్రైవేట్? బస్సుల పార్కింగ్ కు అద్దెకు ఇచ్చేశాడు.అప్పటి నుంచి ప్లాట్ల కొనుగోలుదారులు న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు.9 నెలల కింద ఈ భూమి హెచ్ఎండీఏ లేఔట్ గా హైకోర్టు తీర్పు చెప్పింది. ఖాళీ చేయాలని హైకోర్టు ఆదేశించినా కబ్జాదారుడు స్పందించలేదు. దీంతో బాధితులు వారం కింద హైడ్రాను ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల ప్రకారం సోమవారం హైడ్రా అధికారులు తొలగింపు చేపట్టారు.8 ఎకరాల భూమి చుట్టూ వేసిన ఐరన్ బారికేడ్లను, ఫెన్సింగ్?ను నేలమట్టం చేశారు. భూమిని అసలు యజమానులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే హైడ్రా కమిషనర్? తమకు న్యాయం చేశారంటూ ప్లాట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేశారు. తాము పైసా పైసా కూడబెట్టుకుని కొనుక్కున్న భూమి తిరిగి ఇప్పించినందుకు గౌరవ సీఎం రేవంత్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. హైడ్రా కమిషనర్? రంగనాథ్‌కి థ్యాంక్స్?చెప్పారు.హైడ్రా వల్లే తమకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తంచేశారు.

# ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

● సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన ● నిర్మాణ వ్యయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలున్నాయంటూ సూచనలు ● వివిధ క్రీడాంశాల్లో శిక్షణ పొందుతున్న చిన్నారులను కలిసి ప్రోత్సహించిన రామ సహాయం

**ఖమ్మం,మే 24 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. కొత్తగా నిర్మాణం చేపట్టిన సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించారు. అందుకు సంబంధించిన మ్యాప్ ను చూసి.. రూ. 8.5 కోట్లతో చేపడుతున్న ఈ ట్రాక్ నిర్మాణ వ్యయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇందుకు సంబంధించి.. జిల్లా క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాక్ వెంట తగ్గించాల్సిన పనుల గురించి ఎంపీ వివరించారు. కచ్చితంగా సూచనలు పాటిస్తామని.. అధికారులు అన్నారు. **అథ్లెటిక్స్, జిమ్, క్రికెట్, స్విమ్మింగ్ పూల్, షటిల్, టేబుల్ టెన్నిస్ , బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులతో మాట్లాడి**



**ఉత్సాహం నింపిన ఎంపీ..** సర్దార్ పటేల్ స్టేడియంలోని అథ్లెటిక్ క్రీడాకారులతో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. అప్పట్లో సరైన ట్రాక్ లేక రన్నింగ్ ప్రాక్టీస్ చేసేందుకు పడిన ఇబ్బందులను వివరించారు. తాను జాతీయస్థాయిలో రన్నింగ్ టోర్నీలో పాల్గొన్నానని అన్నారు. క్రికెట్ నెట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ప్లేయర్ల వద్దకు వెళ్లి.. బాగా ఆడాలని సూచించారు. ఈ సందర్భంగా చప్పట్లు కొడుతూ ఘన స్వాగతం పలికారు. ఉష క్రీడా శిబిరాన్ని సందర్శించగా.. తమ ప్రతిభ పాటవాలను వారు ప్రదర్శించగా.. ఎంపీ అభినందించారు. షటిల్, టెన్నిస్ క్రీడాకారులతో మాట్లాడి.. మరింతగా రాణించాలని సూచించారు.



బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి.. కాసేపు గేమ్ ఆడి ఉత్సాహపరిచారు. బాస్కెట్ బాల్ క్రీడాకారుల్లో జోష్ నింపారు. **వాకర్లకు సౌకర్యాలు కల్పిస్తాం..** ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో.. వాకర్లను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కలుసుకున్నారు. వారితోపాటు వాకింగ్ చేసి.. సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా.. అవసరమైన చోట స్తంభాలు వేయాల్సిందిగా కోరగా.. కచ్చితంగా త్వరలోనే ఇవన్నీ ఏర్పాటు చేయిస్తామని ఎంపీ రఘురాంరెడ్డి అభయవ్విగా.. వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

# టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఘనంగా జరిగిన జన్మదిన వేడుకలు...




**కరీంనగర్ జిల్లా, మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజొద్దీన్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేకి శక్తిగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్, ధన్నాసింగ్,ఉమాపతి,తోట అంజయ్య,సుదర్శన్,జీడి రమేష్, అస్తపురం రమేష్, పెద్దిగారి తిరుపతి,గడమల శ్రీనివాస్,సయ్యద్ లైక్, కమ్రుద్దీన్,బీసీ సెల్ నాయకులు లింగమూర్తి, గాలి అనిల్ కుమార్, ముల్కల యోనా,మహమ్మద్ ఇమ్రాన్,మహమ్మద్ మిరాజ్,బషీర్,మొహమ్మద్ అబ్దుల్ బారీ,అష్రఫ్,హనీఫ్ మాసూమ్ ఖాన్,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,ముల్కల కవిత,మొహమ్మద్ షబానా,అస్తపురం తిరుమల,ఊరడి లతా,శిల్పలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను నియంత్రించండి

**కోరుట్ల మే 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్,మరియు ఎమ్మార్వో,సిఐకి బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణానీని యంత్రించ డానికి వినతి పత్రం ఇ వ్వడం జరిగింది.గోరక్ష చట్టం అ మలు చేయాలని కోరుతూ సకల దేవత స్వరూపం గోమాత హిందు వుల ఆరాధ్య దేవతగా పూజిస్తున్నాం వాటిని విచ్చలవిడిగా వధించి వ్యాపారం చేస్తున్నారని దీనిని వెంటనే నియంత్రించాలని హిం దువుల మనోభావాలు కాపా డా లని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విహెచ్పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం నగర అధ్యక్షుడు అరిగేల సత్యనారాయణ,నగర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, నగర కర్యదర్శి వేములవాడ రాజశేఖర్,గో రక్షక్ర ప్రముఖ్ బోండ్ల రమేష్, వినయ్,వాగిలే వం శీ,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యార్థులు

● శిక్షణ పూర్తి చేసుకున్న బేస్ క్యాంప్ కి వెళ్ళే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కారం





**హైదరాబాద్,మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బేస్ క్యాంప్‌కి వెళ్ళే విద్యార్థులకు భువనగిరి లోని రాక్ క్లైమ్బింగ్ స్కూల్ లో 2 రోజుల పాటు 200 మంది విద్యార్థులకు శిక్షణ.శిక్షణ లో ప్రతిభ, శక్తి సామర్థ్యాలు కనబరిచిన వారి నుండి 20 మందిని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ క ఎంపిక.మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లోని అడ్వెంచర్ క్యాంప్ కు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన 20 విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. వీరు ఈనెల 25 నుండి జూన్ 10 వరకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ట్రెక్కింగ్ చేయనున్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్ కోసం కోరుకుల పాఠశాల నుండి 100 మంది బాలికలు 100 మంది బాలురు లను ఎంపిక చేసి రెండు రోజుల పాటు భువనగిరి లోనీ రాక్ క్లైమ్బింగ్ శిక్షణ తీసుకున్నారు. అందులో నుండి 20 మందికి ఎంపిక చేశారు. వారికి సెక్రటేరియట్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,గురుకుల సెక్రటరీ సైదులు మెడల్స్ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరు చిన్న వయసులోనే ఎవరెస్ట్ అధిరోహించిన మాలవత్ పూర్ణ, రాకేష్ ల ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు.ఈ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్కింగ్ ద్వారా విద్యార్థులు మనుగడ పద్ధతులను ,ఈ ప్రాంత సంస్కృతిని నేర్చుకుంటారు. ఈ శిబిరం శారీరక,దృఢత్వం మానసిక స్థితిస్థాపత ప్రోత్సహిస్తుంది.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కి వెళ్ళే విద్యార్థిని విద్యార్థులకు మంత్రి మెడల్స్ ,శాలువాలతో పొన్నం సత్కరించారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కివెళ్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించాలంటే జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాలకు ,తల్లిదండ్రులకు ,ప్రాంతానికి , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించి రికార్డు క్రియేట్ చేయాలని తెలిపారు. కలలు కనడం తప్పు కాదు భవిషత్ లో మంచి తెచ్చుకోవడానికి కష్టపడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ట్రెక్కింగ్ చేస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# డా బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం ఏర్పాటు

● 100 కోట్లు మంజూరు ● ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి కేటాయింపు

● వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడి

**హైదరాబాద్,మే 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** డా బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డా. బి. ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం స్థాపన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపకులపతి విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, డీన్లు, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి పరిశోధనా కేంద్రం ఆవశ్యకతను వెల్లడించారు. తమ ప్రతిపాదనలను ఆమోదించి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డీ, డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు, ఇతర మంత్రులకు, అధికారులకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు.



# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

**● కావాలనే కొందరు తప్పుడు ప్రచారం**



జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ-వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావే శంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరిం చారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.



# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

**● మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ఫ్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ

మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్దన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.





# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

**● సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు**

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్టులు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్ప

**● పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన**

**● మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్**



జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరఫునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.